హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆందోళన

నిర్మల్ అర్బన్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19: పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు.

ఎదులాపురం, ఏప్రిల్ 19 : పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరగుతున్న దాడులను నిరసిస్తూ భజరంగ్ దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ర్యాలీ తీశారు. అనంతరం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నిరసనల పేరిట పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై దాడులు చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ బండారి సంతోష్, నాయకులు కార్తీక్, విజయ్, రేఖ, శారద, వినయ్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19 : అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఫైర్ అదికారి రాజలింగం అన్నారు. శనివారం నిర్మల్‌లోని వాసవి వరల్డ్ పాఠశాలలో అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజాజాన్సన్, అధికారులు సుభాష్, శంకర్, ఫిర్దోస్, సునీల్, చిన్నయ్య, సాయన్నపాల్గొన్నారు.

భైంసా, ఏప్రిల్, 19 : నిర్మల్ జిల్లా భైంసాలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి రవి సిబ్బంది శ్రీనివాస్, సాయికిరణ్ పాల్గొన్నారు.

ఆరు నెలలు అవుతున్నా పనులు ఎందుకు పూర్తి చేయలేదు?

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19 : నిర్మల్‌లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, ఐసీడీఎస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరు నెలల క్రితం మంజూరు ఇచ్చిన పనులు ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయాలేదని ఎమ్మెల్యేలు అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో మంత్రి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు వత్తాసు పలికిన అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ పని తీరును మార్చుకుని గడువులోగా మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే వారం రోజుల్లో మళ్ళీ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై ఆరా తీస్తామని తెలిపారు. సమావేశంలో నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎంపీ నగేశ్, ఎమెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పవార్ రామారావు, బొజ్జు పటేల్, పాల్వాయి హరీశ్ బాబు, కోవ లక్ష్మి, జాదవ్ అనిల్, జిల్లాల కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై పూర్తిస్థాయి విచారణ జరపాలి

లక్ష్మణచాంద, ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన బొజ్జ అశోక్ కుమార్ శనివారం ఎంపీడీవో రాధ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పీచర గ్రామంలో ఈ నెల 6వ తేదీన గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తీర్థయాత్రలకు వెళ్లరని, వారం రోజుల పాటు తీర్థయాత్రలో ఉండగా వారికి ఉపాధి హామీ క్షేత్ర సహాయకురాలు హాజరువేసినట్లు బొజ్జ అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ విషయంపై ఉపాధి హామీ ఆడిట్‌లో అడుగగా క్షేత్ర సహాయకురాలు తనపై క్రిమినల్ కేసులు నమోదు చేసిందని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని ఆరోపిస్తూ ఆయన ఎంపీడీవో రాధికతో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై ఎంపీడీవో రాధను వివరణ కోరగా పిర్యాదు చేసింది నిజమేనని, పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 19 : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యకు హ్యాండీక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇమ్రాన్ వినతిపత్రం అందజేశారు. ఇక్కడ హ్యాండీక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి, ఫైసల్ అహ్మద్, సయ్యద్ ఆమీర్, ఖలీల్, మతిన్ ఉన్నారు.

ఇంటి నంబర్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఖానాపూర్, ఏప్రిల్ 19 : ఖానాపూర్‌లోని ఇంద్రానగర్‌లో ఎన్నో ఏండ్లుగా నివాసముంటున్న తమ ఇంటి నంబర్లను ఆన్‌లైన్ నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు గంగపుత్ర సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు రవి, సాయిరాం, ప్రశాంత్, ప్రవీణ్, ప్రణయ్ ఉన్నారు.

కుంటాల జలపాతం సందర్శన

నేరడిగొండ, ఏప్రిల్ 19 : ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలోని కుంటాల జలపాతాన్ని పర్యాటకంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఇన్‌చార్జి మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం కుంటాల జలపాతాన్ని ఎమ్మెల్సీ విఠల్, పర్యాటక శాఖ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డితో కలిసి సందర్శించారు.

ఖానాపూర్‌రూరల్, ఏప్రిల్ 19 : ఖానాపూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి సీతక్క భూభారతి కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఎంపీడీవో ప్రాంగణంలోని ఇందిరమ్మ నూతన మోడల్ హౌజ్‌ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్‌తో కలిసి ప్రారంభించారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

సోన్, ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా సోన్‌కు చెందిన అష్టం ప్రేమ్ సాగర్ మృతదేహం శనివారం సాయంత్రం స్వగ్రామానికి చేరుకుంది. వారం రోజుల క్రితం దుబాయిలోని బేకిరీలో విధులు నిర్వహిస్తున్న ప్రేమ్‌సాగర్‌ను పాకిస్థాన్ దేశానికి చెందిన దుండగుడు హత్య చేయడంతో ఆయన మృతి చెందాడు. మృతదేహాన్ని త్వరగా తీసుకువచ్చేలా చూడాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు విన్నవించడంతో నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపి చర్యలు తీసుకోవడంతో మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్
- బేలలో వాల్ పోస్టర్ విడుదల

పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, ఏప్రిల్ 19 : ఈ నెల 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిలా బేలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పడ్లేళ్ల పాలనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ముందుండి పోరాడుతుందన్నారు. రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామం నుండి సొంత ఇంటి పార్టీకి సభ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవన్న, మాస్క్ తేజ్‌రావ్, సతీశ్ పవార్, విపిన్, విశాల్, సదీక్, విఠల్ వరడే, ప్రకాశ్ పవార్, బత్తుల సుదర్శన్, ఆకాశ్ గుండవార్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే వైద్య శిబిరం

నార్నూర్, ఏప్రిల్ 19 : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య శిబిరం నిర్వహించామని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీస్ మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం కొలామా గ్రామంలో నార్నూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రహీం పాషా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్‌తో కలిసి ఎస్పీ ప్రారంభించారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అధికారులను శాలువాతో సన్మానించారు. 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ అఖిల్ మహాజన్‌ను శాలువాతో సన్మానిస్తున్న వైద్యాధికారి మనోహర్

ఆర్జీయూకేటీ అధ్యాపకుల నిరవధిక సమ్మె

బాసర, ఏప్రిల్ 19: ట్రిపుల్ ఐటీ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాతే రెగ్యులర్ నోటిఫికేషన్‌కు వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆర్జీయూకేటీ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి అధ్యాపకులు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. శనివారం సమ్మె నోటీసును ఏవో రణధీర్‌కి అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు. వెంటనే జీవో నంబర్ 21ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ ఎన్ విజయ్‌కుమార్, మంద సతీశ్‌కుమార్, శ్రీధర్, తిలక్‌రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన నిరసన

నిరసన చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

బాసర, ఏప్రిల్ 19 : నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ ఒప్పంద సహాయ ఆచార్యులు నిరసన శనివారం 11వ రోజుకు చేరుకుంది. కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరసనలో పాల్గొన్నారు. 11వ రోజు రెడ్ పెన్ నిరసన అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పొరపాట్లను సరిద్దిదే పరికరంగా ఉపయోగించే రెడ్‌పెన్‌ను ఈ సారి పాలసీలోని లోపాలను చూపించేందుకు ఆయుధంగా మార్చుకున్నామన్నారు. తక్కువ జీతాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, జీతాలు ఆలస్యం, గుర్తింపు లభించక పోవడం వంటి అనేక సమస్యలు ఈ నిరసన ద్వారా వెలుగులోకి తీసుకువస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపేందర్, కృష్ణప్రసాద్, డాక్టర్ కుమార్ రాగుల, డాక్టర్ దేవరాజ్, డాక్టర్ విఠల్, డాక్టర్ కాశన్న, శంకర్, వహిద్, సృజన, సుజాత, డాక్టర్ శ్వేత పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలి

నిర్మల్‌అర్బన్ : గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19: విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. నిర్మల్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం యూకేజీ విద్యార్థులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డేకు ఆయన హాజరై వారికి పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసా, ఏప్రిల్ 19 : నిర్మల్ జిల్లా భైంసాలోని అల్ఫోర్స్ పాఠశాలలో జెనెక్ట్స్‌లో భాగంలో శనివారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ

లక్ష్మణచాంద, ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తనిఖీ చేశారు. ముందుగా ధర్మారం గ్రామంలోని ప్రాథమికి పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెండో విడుత ఎస్ఏ పేపర్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు నిర్ణీత సమయం కన్నా ముందుగా ఇంటికి వెళ్లడంతో ఆయనను మందలించారు. పాఠశాల సమయపాలన పాటించకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఎన్నిక

ఎదులాపురం, ఏప్రిల్ 19 : ఆదిలాబాద్‌లో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) జిల్లా కమిటీని డీఎస్పీ అధినేత డాక్టర్ విశారదన్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అగ్గిమల్ల గణేశ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సీటీ వెంకటేశ్, దర్శనాల సుష్మా, కోశాధికారిగా ఎల్మల మంజూషా, కార్యదర్శిగా గంగన్న, సోషల్ మీడియా ఇన్‌చార్జి ముదాం పవన్, కార్యవర్గ సభ్యులుగా కొండమడుగు గణేశ్, బడుగు రాజేశ్వర్, అగ్గిమల్ల నవీన్, గాజుల శ్రీకాంత్, పొనకంటి శేఖర్, కుటికెల అరవింద్, సర్కిల్ నరేశ్, కరాడి గంగన్న, బురుదుల రాజన్న, తొంటికూరి సంతోష్, దర్శనాల అనిల్, నలగంటి రవి, దుమ్మ తిరుపతి, దర్శనాల ప్రతాప్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు బిల్లును రద్దు చేయాలి

బాసర, ఏప్రిల్ 19 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలని మైనార్టీ సంఘం ప్రతినిధులు సయ్యద్‌అలీ, షాహ్నవాజ్, ఫసియుద్దీన్ అన్నారు. శనివారం వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దారుసలేంలో జరిగే బహిరంగ సభకు బస్సుల ద్వారా తరలివెళ్లారు. కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

బైకులు ఢీ: ముగ్గురికి గాయాలు

కుభీర్, ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి(కే) గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీ కొన్నాయి. కుభీర్ నుంచి మహారాష్ట్రలోని పాలజ్‌కు శుభకార్యానికి వెళ్తున్న కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. కుభీర్ ఎస్ఐ రవీందర్ తెలిపిన ప్రకారం వివరాలు. కుభీర్‌కు చెందిన పుప్పాల సాయినాథ్ తన భార్య, కూతురితో కలిసి బైక్‌పై వెళ్తుండగా పార్డి(కే) గ్రామ సమీపంలో పల్సి వైపు నుంచి కుభీర్ వెళ్తున్న శంకర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బైకుతో ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సాయినాథ్‌తో పాటు భార్య, కూతురికి గాయాలయ్యాయి. సాయినాథ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లైన్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి చేసిన వ్యక్తులపై కేసు

జైనథ్, ఏప్రిల్ 19 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, ఏఈ సంతోష్ విధులు నిర్వహిస్తున్నారు. నేషనల్ హైవే టెన్షన్‌లో భాగంగా ఆడ గ్రామంలో కరెంట్ నిలిపి వేశారు. అందుకుగాను ఈ నెల 17వ తేదీన సాయంత్రం 7:30 గంటలకు ఆడ గ్రామానికి చెందిన పాయల్ శరత్, పాయల్ సాయి, రాకేశ్, సుభాష్, రాజు, గణేశ్ మరి కొంతమంది గ్రామస్తులు జైనథ్ సబ్ స్టేషన్‌కు వచ్చి మా గ్రామంలో కరెంట్ ఎలా కట్ చేస్తారని లైన్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డిపై దాడి చేశారు. ఏఈ సంతోష్‌ను తోయడంతో పాటు వారి విధులకు ఆటంకం కలిగించారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు.

మహిళ మెడలోని బంగారం గొలుసు దొంగతనం

సారంగాపూర్, ఏప్రిల్ 19: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో జ్ఞానేడి గంగవ్వ అనే మహిళకు చెందిన రెండు తులాల బంగారు గొలుసు దుండగులు మెడలో నుంచి లాక్కెళ్లారు. వివరాలు ఇలా ఉండగా... గంగవ్వ పని నిమిత్తం నిర్మల్ ప్రాంతానికి వెళ్లింది. పనులు ముగించుకొని రాత్రి తిరిగి ఆటోలో జామ్ గ్రామానికి వస్తుంది. అయితే దుండగులు నిర్మల్ నుంచి బైక్‌పై వచ్చి ధని గ్రామానికి చేరుకోగానే ఆటోలో ఉన్న మహిళ గంగవ్వ మెడలో ఉన్న బంగారు గొలుసు ఎత్తుకొని వెళ్లారు. బంగారం ధర రూ. 2లక్షల వరకు ఉంటుందని బాధిత మహిళ తెలిపారు. బాధిత మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 19: 1981 ఏప్రిల్ 20న పోలీసుల కాల్పులో మృతి చెందిన ఆదివాసీ గిరిజన అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్ డిమాండ్ చేశారు. శనివారం ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద ఆయన మాట్లాడారు. అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ట్రైకర్ రుణాలు ఇచ్చే బదులు కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద సమావేశాలు నిర్వహించడానికి సరైన స్థలం లేకపోవడంతో ఆదివాసులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని అన్నారు. అమరవీరుల స్తూపం కోసం ప్రభుత్వం అదనంగా ఎకరం భూమి కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు.

శివంగి పోలీస్ సేవలు ప్రారంభం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 19 : రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా టీం శివంగి పోలీస్ సేవలను నిర్మల్ జిల్లాలో మంత్రి సీతక్క ప్రారంభించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు అన్నింట్లో ముందుండాలని ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిర్మల్ జిల్లాలో టీం శివంగి సేవలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటీవల మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురి ఆడవారిని వెతికి పట్టుకోవడంలో వీరు పడ్డ కష్టం అభినందనీయమని అన్నారు.

సరైన కొలతలతో పని చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 19: ఉపాధి హామీ కూలీలు సరైన కొలతలతో పని చేయాలని టీఏ సుభాష్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. మాస్టర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పనులు చేయాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ పటేల్ ఉన్నారు.

కుచులాపూర్ సమస్యలు పరిష్కరించాలి

బోథ్, ఏప్రిల్ 19 : కుచులాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు మంత్రి సీతక్కకు విన్నవించారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ కాని రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయించేలా చూడాలని కోరా రు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచ్ చంద్రమోహన్, గ్రామస్తులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెంబి/దస్తురాబాద్, ఏప్రిల్ 19 : నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని మందపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, దస్తురాబాద్ మండలంలోని పెర్కపల్లె, మున్యాల తండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అధికారులు, నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, సీఈవో ఆశన్న, ఏపియం గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

అవగాహన కల్పిస్తున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సాహెబ్ రావు

కుంటాల, ఏప్రిల్, 19 : పీఎం శ్రీకి ఎంపికైన కుంటాల ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఎక్స్‌ఫర్ట్ టాక్ కార్యక్రమంలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్‌కు సంబంధించి హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్– ఎన్‌జీఆర్ఐకు చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సాహెబ్ రావు సాన్‌కాంబ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సైన్స్‌పై అభిరుచి పెంపొందించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంటల్ ఇష్యూస్‌కు సంబంధించి విద్యార్థులు ఆయనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులందరూ ఆసక్తిగా తమ యొక్క స్వీయ చిత్రాలను తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసు నవీన్, ఉపాధ్యాయులు మురళి, ఉమేశ్ రావు పాల్గొన్నారు.

సాగునీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి

మాట్లాడుతున్న సీపీఐఎం నాయకులు

దస్తురాబాద్, ఏప్రిల్ 19 : కడెం ప్రాజెక్ట్ ఆయకట్టు కింద మరో నాలుగు రోజులు సాగు నీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐఎం నాయకులు అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో శనివారం వారు మాట్లాడారు. కడెం ప్రాజెక్ట్ ఆయకట్టు కింద 7వ తడి పూర్తయిందని, అన్ని గ్రామాల్లో పొలాలు పచ్చగా, పొట్ట దశలో ఉన్నాయని అన్నారు. మరో నాలుగు రోజులు ఇచ్చి రైతులను కాపాడాలని అధికారులు, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఇష్టం వచ్చిన పద్ధతిలో నీరు ఆలస్యంగా వదలడం వలన అనేక మంది పోలాలు దెబ్బతిన్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ చివరి సమయంలో కొంతమంది పోలాలు చేతికి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి, ఈ నెల 25వ తేదీ నుంచి 4 రోజులు సాగు నీరు ఇచ్చి రైతులు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేశ్, తిరుపతి, దుబ్బయ్య పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో బార్లు కేటాయింపు

ఎదులాపురం, ఏప్రిల్ 19: ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గతంలో రెన్యువల్ కానీ మూడు బార్ల కోసం లాటరీ పద్ధతి ద్వారా అర్హులైన వారికి కేటాయిస్తామని ఎక్సైజ్ సీఐ రేండ్ల విజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలతో పాటు రూ.లక్ష డీడీ, (చలానా) డిస్టిక్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ పేరిట తీయాల్సి వస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు మూడు కలర్ పాస్ ఫొటోలు, ఆధార్ కార్డ్ లేదా